సాక్షి వరంగల్

బుధవారం | 10 | మే | 2023



రైతుల సంక్షేమమే ధ్యేయం
రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

- 9లో ▸



పైసా వసూల్!
వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసేందుకు ఆశవర్కర్లు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

- 9లో ▸

గరిష్టం/కనిష్టం
40.5^0 / 26.0^0

వాతావరణం
జిల్లాలో ఉదయం నుంచి ఎండ అధికంగా ఉంటుంది. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు వడ గాలులు వీస్తాయి. రాత్రి ఉక్కపోతగా ఉంటుంది.

న్యూస్‌రీల్

12న జాబ్‌మేళా
కాశోజీ సెంటర్: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించేందుకు ఈనెల 12న శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐ.టీ.ఐ ప్రాంగణంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎస్.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి సమాచారం కోసం 7799 314685 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

ఈఎంఆర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం
వరంగల్ (పర్వతగిరి): వరంగల్ జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాల కోసం ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ వి.రాములు కోరారు. పదో తరగతి పాసై 23 నుంచి 35 సంవత్సరాలు లోపు ఉన్న వారు, ఎల్ఎంవీ కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. ఇంటర్వ్యూ ఈనెల 11వ తేదీన హనుమకొండ కలెక్టరేట్ జీవీకే ఈఎంఆర్ఐ 108 కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9100799258, 9494922771 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు
నెక్కొండ/చెన్నారావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సాహితీమిత్ర అన్నారు. మంగళవారం నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులతోపాటు శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతి పనులు, చెన్నారావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీలో వేసిన సీసీ రోడ్డు పనులను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు– మన బడి కార్యక్రమంలో చేపట్టిన పలు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ బోంపల్లి రాజేశ్వర్‌రావు, ఏపీఓ జాకబ్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి
నర్సంపేట: దళితబంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను సీఎం కేసీఆర్ సస్పెండ్ చేయాలని ఎంఎస్పీ పార్టీ జాతీయ నాయకుడు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంద కుమార్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షల ముగింపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడుగుల విజయ్, అందె రవి, నారాయణ, యాకోబు, మాలతి, తదితరులు పాల్గొన్నారు.

న్యాప్‌కిన్స్ యూనిట్‌ను ప్రమోట్ చేస్తాం

- కలెక్టర్ ప్రావీణ్య
- కొనాయమాకులలో షీ కేర్ తయారీ యూనిట్ ప్రారంభం

గీసుకొండ: ఐదేళ్ల పాటు అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొని సెర్ప్ మహిళలు తయారు చేస్తున్న శానిటరీ న్యాప్‌కిన్స్ నాణ్యతతోపాటు హైజీన్‌గా ఉన్నాయని, తమ సహకారం అందించి ప్రోత్సహిస్తామని కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం కొనాయమాకులలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నీరటి సుభాషిణి, గాలి కోమలత, కత్తి రమలు సెర్ప్ స్త్రీ శక్తి జాయింట్ లయబిలిటీ గ్రూప్‌గా ఏర్పడి యూనియన్ బ్యాంకు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన శానిటరీ న్యాప్‌కిన్స్ (షీ కేర్) తయారీ యూనిట్‌ను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెల్త్ సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలు, జిల్లా ఆస్పత్రుల్లో షీ కేర్ న్యాప్‌కిన్స్ సేల్ పాయింట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతామన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, షీ కేర్ పేరుతో రూ.36కే ఆరు న్యాప్‌కిన్ ప్యాకెట్లను అందుబాటులోకి తేవడాన్ని అభినందించారు. డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, డీపీఎం భవాని, ఖాదీ బోర్డు అధికారి అశోక్, తహసీల్దార్ విశ్వనారాయణ, ఎంపీడీఓ వీరేశం, ఏపీఎం సురేశ్‌కుమార్, ఎంపీపీ బీమగాని సౌజన్య, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్ డోలె రాధ, ఎంఎస్ అధ్యక్షురాలు కవిత, ఎంపీటీసీ వీరారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీసీ లు శోభ, అశోక్, సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా 58 జీఓ కింద గరీబ్‌నగర్ వాసులకు కలెక్టర్, ఎమ్మెల్యే ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.



న్యాప్‌కిన్లను కొనుగోలు చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే ధర్మారెడ్డి

భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి
సంగెం: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం సంగెం మండలంలోని ఎల్గూర్‌రంగంపేట శివారు నర్సానగర్, పల్లారుగూడ శివారు పోచమ్మతండాలోని ప్రభుత్వ భూములను సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మోరం తవ్వకాలను నియంత్రించాలని స్థానిక రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేందర్‌జీ, మండల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

దుగ్గొండి: మండలంలోని కేశవాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో మంగళవారం శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుక కమనీయంగా సాగింది. ఆత్మకూరు, దుగ్గొండి, నల్లబెల్లి, గీసుగొండ మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకస్వాములు ఉత్సవ విగ్రహాలతో నృత్యం చేయడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారు, అమ్మవార్ల ఆభరణాల కోసం గ్రామానికి చెందిన పోరెడ్డి తిరుపతిరెడ్డి– శ్రీదేవి దంపతులు రూ.1 లక్ష విరాళంగా అందించారు. కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ ఉచిత అన్నదానం చేశారు. సాయంత్రం కేశవాపురం, పెంచికలపేట పురవీధుల నుంచి నీరుకుళ్ల వరకు స్వామి వారికి పల్లకిసేవలో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కంది జితేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఈఓ కిరణ్, అర్చకులు దేశికస్ చార్యులు, లక్ష్మీనర్సింహాచార్యుల బృందం, తేజస్వీ విద్యాసంస్థల అధినేత రేవూరి భగవాన్‌రెడ్డి, గూడూరు రమాదేవి, భక్తులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మేలు

నర్సంపేట: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మేలు జరుగుతుందని జిల్లా ఉద్యాన అధికారి ఆర్. శ్రీనివాసరావు అన్నారు. నర్సంపేట పట్టణంలోని రైతు వేదికలో ఆయిల్‌పామ్ సాగుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంట దీర్ఘకాలిక పంటని, ఒక సారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, రైతుబంధు కో ఆర్డినేటర్ జయపాల్‌రెడ్డి, ఉద్యానశాఖ అధికారి అల్లకొండ జ్యోతి, ఫీల్డ్ ఆఫీసర్ కర్ణాకర్, రామ్‌చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖానాపురం: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు చేసిన తర్వాత మూడు సంవత్సరాల వరకు అంతరపంటల సాగు చేసుకోవచ్చన్నారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, జ్యోతి, భారతి, పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈసారి అంతంతే!

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాకు చేదు ఫలితాలు

- గతేడాది 25వ స్థానముంటే... ఈసారి 27కు తగ్గింది
- ప్రభుత్వ, కేజీబీవీల్లో విద్యార్థుల మెరుగైన ప్రదర్శన
- జూన్ 4 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు
- నేటి నుంచే రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు దరఖాస్తు

సాక్షి, వరంగల్/కాశోజీ సెంటర్: ఇంటర్మీయట్ ఫలితాలు జిల్లాకు ఈసారి కూడా చేదు అనుభవాన్నే మిగిల్చాయి. గతేడాదితో పోలిస్తే ఫస్టియర్‌లో ఐదు శాతం ఉత్తీర్ణత తగ్గగా.. సెకండ్ ఇయర్‌లో 0.3 శాతం మాత్రమే పెరిగింది. 2021–22 సంవత్సరంలో ఫస్టియర్‌లో 57 శాతం మంది పాసైతే.. ఈసారి 52 శాతానికి పరిమితమైంది. ఇక ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 2021–22లో 59 శాతం మంది పాసైతే ఈసారి 0.3 శాతం పెరిగి 59.3 శాతానికి పెరిగింది. ఈ లెక్కన గతేడాది రాష్ట్రవ్యాప్తంగా 25వ స్థానంలో నిలిచిన వరంగల్ జిల్లా ఈసారి 27వ స్థానానికి పడిపోయింది. ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి హైదరాబాద్‌లో మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో జిల్లా గతేడాదితో పోలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు స్థానాలు దిగజారడం గమనార్హం.

బాలికలదే పైచేయి..

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలుర కంటే బాలికలే మెరుగైన ప్రదర్శన కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 2,727 మంది బాలురకు గాను 929 మంది ఉత్తీర్ణత సాధించారు. 3,885 మంది బాలికలకు గాను 2,484 మంది పాసయ్యారు. ఈ లెక్కన బాలురు 34 శాతం పాసైతే...బాలికలు 64 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 2,728 మంది బాలురకుగాను 1,249 మంది పాసయ్యారు. 2,353 మంది బాలికలకు గాను 1,607 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ లెక్కన బాలురు 46 శాతం పాసైతే...బాలికలు 68 శాతం ఉత్తీర్ణులయ్యారు.

జూన్ 4 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు
ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం జూన్ 4 నుంచి 10వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కాక మాధవ రావు తెలిపారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం బుధవారం నుంచి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ప్రభుత్వ కాలేజీల్లోనూ హవా...



ఎనబోతుల కీర్తన
బైపీసీ (980/1000)



గూడ హర్షిత
ఎంపీసీ(987/1000)

- జిల్లాలోని 11 ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఫస్టియర్ ఫలితాలకొస్తే .. ఎంపీసీ కోర్సులో సంగెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బి.సాహితి 454 మార్కులు, హెచ్ఈసీ కోర్సులో వరంగల్ కృష్ణ కాలనీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో గాయత్రీ దేవీ 468 మార్కులు, సీఈసీ కోర్సులో వరంగల్‌లోని కృష్ణ కాలనీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో హర్మైన్ 464 మార్కులు, బైపీసీ కోర్సులో సంగెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పి.భరణి 398 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ బైపీసీ విభాగంలో సంగెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న ఎనబోతుల కీర్తన 980 మార్కులు, ఎంపీసీ కోర్సులో సంగెం మండలంలోని గవిచర్ల మోడల్ స్కూల్స్ విద్యార్థిని గూడ హర్షిత 987/1000మార్కులు సాధించి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచింది. అలాగే వరంగల్‌లోని కృష్ణ కాలనీలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో బి.వర్ష 961 మార్కులు, సీఈసీ కోర్సులో వరంగల్‌లోని కృష్ణ కాలనీలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో మమత కుమార్ 956 మార్కులు, హెచ్ఈసీ కోర్సులో వరంగల్‌లోని కృష్ణ కాలనీలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో బి.తేజస్వీ 930 మార్కులు సాధించారు.
- ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు సత్తా చాటారు. ఆరు కేజీబీవీల నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 223 మంది హాజరైతే 176 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత 78.92 శాతంగా నమోదైంది. నాలుగు కేజీబీవీల నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 216 మంది హాజరైతే 180 పాసయ్యారు. ఉత్తీర్ణత 83.33 శాతంగా నమోదైంది.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య

	హాజరైన వారు	ఉత్తీర్ణులైన వారు
బాలురు	2,727	929
బాలికలు	3,885	2,484
మొత్తం	6,612	3,413
ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో...		
బాలురు	2,728	1,249
బాలికలు	2,353	1,607
మొత్తం	5,081	2,856

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా..



నాన్న ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసిన. కష్టపడి చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవుతా.. కుటుంబానికి అండగా నిలువాలన్నదే నా లక్ష్యం.

– చుక్క క్లోసినా, ఎంపీసీ (990/1000)
గురుకుల విద్యాలయం, నెక్కొండ

కొడుకా మంచి మార్కులతోనే పాసయ్యావు కదరా..

- కుమారుడి రిజల్ట్ చూసి విలపించిన తల్లిదండ్రులు
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి.. ఇంటర్‌లో ఏ గ్రేడ్‌తో పాస్


రోదిస్తున్న క్రిష్ణ తల్లిదండ్రులు


క్రిష్ణ(ఫైల్)

కేసముద్రం: 'మమ్మి.. డాడీ ఐయామ్ సారీ.. ఎంబీబీఎస్ సీటు రాదేమోనని అనిపిస్తుంది' అని సూసైడ్ నోట్ రాసి ఇటీవల ఆత్మహత్యకు చేసుకున్న ఓ విద్యార్థి.. మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించగా, కుమారుడి రిజల్ట్ చూసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లాతండా జీపీ శివారు బోడగుట్టతండాకు చెందిన గుగులోతు లచ్చు, జ్యోతిల పెద్దకుమారుడైన కృష్ణ ఏటూరునాగారం ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్మీడియట్(బైపీసీ)చదివి, పరీక్షలు రాసి వచ్చాడు. ఎంబీబీఎస్ సీటు సాధించాలనే లక్ష్యంతో నీట్ ప్రిపేర్ అవుతున్న క్రమంలో, గత నెల 11న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో క్రిష్ణ (బైపీసీ సెకండియర్) 892/1000 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో పాసయ్యాడు. కొడుకు రిజల్ట్ చూసిన అతడి తల్లిదండ్రులు.. 'కొడుకా నువ్వు మంచి మార్కులతోనే పాసయ్యావు కదరా, తొందరపడి మమ్మల్ని వదిలి పోతివి కదరా..బిడ్డా' అంటూ జ్ఞాపకాలను తలచుకుంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు స్థానికుల హృదయాలను కలచివేసింది.

దరఖాస్తుల ఆహ్వానం

హన్మకొండ అర్బన్ : జిల్లాలోని ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు ఈనెల 11 నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శివకుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ వి.రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై 23 నుంచి 35 ఏళ్ల లోపు వారై ఉండాలని వివరించారు. ఎల్ఎంవీ కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక జిరాక్స్ సెట్‌తో వస్తే హనుమకొండ కలెక్టరేట్‌లోని జీవీకే ఈఎంఆర్ఐ 108 కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 91007 99258, 94949 22771 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పేదింటి విద్యాకుసుమాలు

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. పేదరికం కారణంగా కార్పొరేట్ కాలేజీల్లో చేరలేని పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి, చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించారు. కూలీపనులకు వెళ్లి, చిరు వ్యాపారం చేసి కుటుంబాలను పోషిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని చూసిన ఆ విద్యార్థులు చదువుతోనే పేదరికాన్ని జయించాలని నిర్ణయించుకుని ఉత్తమ ఫలితాలతో తమ భవిష్యత్‌కు బాటు వెసుకుంటున్నారు.

కూలీ బిడ్డకు మెరుగైన మార్కులు


విద్యార్థిని రిబ్కా

తొర్రూరు: ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పేదింటి బిడ్డ యార్వ రిబ్కా ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటింది. పట్టణంలో కూలీ చేసి కుటుంబాన్ని పోషించే యార్వ ఆనంద్, భాగ్యమ్మ దంపతుల సంతానమైన రిబ్కా ఇంటర్ సెకండియర్ బైపీసీలో 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. తల్లిదండ్రులు రోజువారీ కూలీలు కాగా జీవనోపాధి నిమిత్తం వివిధ గ్రామాలు తిరుగుతూ కాటుక, పిన్నీసులు అమ్ముతూ సంచార జీవనం సాగిస్తారు. ఉండేందుకు ఇల్లు సైతం లేకపోవడంతో అద్దె గదిలో తలదాచుకుంటున్నారు.

నాన్న కల నెరవేర్చాలని..


పూజితకు స్వీట్ తినిపిస్తున్న సునీల్

కేసముద్రం: చిన్నతనంలోనే తల్లి మృతి చెందగా, దివ్యాంగుడైన తండ్రి కన్న కలలను సాధించాలనే పట్టుదలతో చదువులో రాణిస్తుంది ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన దేవుల పల్లి పూజిత. గ్రామానికి చెందిన దేవులపల్లి సునీల్‌కుమార్ గ్రామంలో మొబైల్‌షాపు నిర్వహిస్తూ.. పిల్లలను చదివిస్తున్నాడు. రెండో కూతురు పూజిత వరంగల్ జిల్లా నెక్కొండలోని రెసిడెన్సియల్ గురుకుల బాలికల కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్ ఫలితాల్లో 464/470 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. తన తండ్రి కన్న కలలను నెరవేరుస్తానని పూజిత తెలిపింది.

మెరిసిన పేదింటి బిడ్డ..


దుగ్గొండి: తల్లిదండ్రులతో వర్ష

దుగ్గొండి: దుగ్గొండి మండలంలోని రేకంపల్లికి చెందిన గాదం రవి–లలిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు వర్ష, శ్రీవిద్య, కుమారుడు అంజన్‌కుమార్ ఉన్నారు. కూలీ పనులకు వెళితేగాని పూట గడవదు. ఈనేపథ్యంలో వర్ష చిన్నప్పటినుంచే పట్టుదలతో చదువుతుంది. నెక్కొండలోని మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్ బైపీసీ విభాగంలో భూపాలపల్లి జిల్లా గాంధీనగర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాలయంలో చదివింది. ఈక్రమంలో ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 972 మార్కులు సాధించి చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. ఈసందర్భంగా వర్ష మాట్లాడుతూ.. చిన్ననాటినుంచే డాక్టర్ కావాలనే ఆశయంతో చదువుతున్నానని, కష్టపడి డాక్టర్ అయి పేదరికంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులకు అండగా ఉంటానని ధీమాగా చెబుతుంది.

తల్లి టైలర్, తండ్రి ఆర్ఎంపీ..


తల్లిదండ్రులు, సోదరుడితో గణేష్‌సాయి (కుడివైపు ఉన్న యువకుడు)

దోర్నకల్: మండలంలోని చిలుకోడుకు చెందిన తండా గణేష్‌సాయి స్థానిక మోడల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివి మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో 989 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాలల పరంగా రికార్డు సాధించాడు. తండ్రి తండా చిరంజీవి ఆర్ఎంపీగా.. తల్లి ఉమ టైలర్‌గా పనిచేస్తున్నారు. తనను వైద్యుడిగా చూడాలన్న తల్లిదండ్రుల కోరిక నెరవేరుస్తానని గణేష్‌సాయి చెబుతున్నాడు.

రాష్ట్రస్థాయిలో రాణించిన రుచిత..


తల్లిదండ్రులతో రుచిత

గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడకు చెందిన ఉప్పునూతల రుచిత మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి ప్రథమ సంవత్సరం బైపీసీలో 440కి గాను 432 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ శ్రేణిలో నిలిచినట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గాదెగోని సుమన్ తెలిపారు. రుచిత తల్లిదండ్రులు ఉప్పునూతల కవిత, శ్రీనివాస్ కూలీ పనులతోపాటు వారికి ఉన్న ఎకరం పోడు భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యం అని రుచిత సాక్షికి తెలిపింది. గ్రామానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడంపై సర్పంచ్ ఈసం సంధ్యారాణి దంపతులతో పాటు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అవుతాపురం అమ్మాయికి బెస్ట్ ర్యాంక్


రమ్యశ్రీ

పెద్దవంగర: ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన గద్దల రమ్యశ్రీ ఉత్తమ ఫలితాలు సాధించింది. గద్దల మల్లేశం, రాణి దంపతుల కుమార్తె రమ్యశ్రీ ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. విద్యార్థిని ప్రాథమిక విద్య అవుతాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్తి కాగా, ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు హనుమకొండలోని మహాత్మా జ్యోతిరావు బీసీ బాలికల గురుకుల పాఠశాలలో చదివింది. సిద్దిపేట జిల్లా తెలంగాణ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలలో ఇంటర్ చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చింది.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయదుందుభి


ఇంటర్ సెకండియర్ విద్యార్థులతోఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి

హన్మకొండ చౌరస్తా: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులతో విజయదుందుభి మోగించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం హనుమకొండలోని కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థుల మార్కుల వివరాలను వెల్లడించారు.

- ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ధనావత్ నిహారిక, ప్రంచాల్ ఠాకూర్, ఉమేందర్‌రెడ్డి, ఆకుబత్తిని శ్రీవిద్య, నల్ల నేహ, కె అక్షయ, కుంభం అభినయ, గంజి జగదీశ్వర్, దేవరపల్లి అనిత, వేమిరెడ్డి శ్రీజ 500 మార్కులకు గాను 467, వీరితో పాటు 45మందికి పైగా 466 మార్కులు, 28 మందికి పైగా 465 మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.
- సెకండియర్ ఎంపీసీలో.. 1000 మార్కులకు గాను కాయితోజు పూజ 994, నోముల రిషిత, కొప్పుల తనుష్, గంపల వినూత్న 993 మార్కులు, పసునూర్ అమూల్య, కొన్యాల దీపిక 992 మార్కులు సాధించారు. మరో 9 మంది విద్యార్థులు 991, 13 మంది విద్యార్థులు 990 మార్కులు సాధించినట్లు వెల్లడించారు.
- బైపీసీ మొదటి సంవత్సరంలో.. వడ్డె అర్చన, దాసరి జ్ఞానేష్, ఏ.అక్షయ, ఎస్.శృతి, పి.అభిలాష్ 440 మార్కులకు 436 మార్కులు సాధించారని తెలిపారు.
- ఎంఈసీ మొదటి సంవత్సరంలో జీ.రాగిణి 500లకు గాను 492, సీఈసీలో రాజ్‌పురోహిత్ డింపుల్, సంజయ్ కాటన్‌లు 490 మార్కులు సాధించారని తెలిపారు. సెకండియర్ ఎంఈసీలో ఎడ్ల ప్రేరణ 986, సీఈసీలో సాంబ 984 మార్కులు సాధించినట్లు తెలిపారు.
- ఇంటర్ సెకండియర్ బైపీసీలో.. 1000 మార్కులకు గాను విజయ్‌రాయ్ 992, ఆదిశెర్లపల్లి వర్ష 991, బొల్లెంపల్లి అరవిందకుమార్, అనుమాండ్ల రితిక, మహ్మ రషరేహాన్, సూర్యవంశీ శిరీష 990 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యాసంస్థ చైర్మన్ వరదారెడ్డితోపాటు డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి మంగళవారం అభినందించారు.

షైన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ


మాట్లాడుతున్న మూగల కుమార్ యాదవ్

హన్మకొండ: ఇంటర్ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ, బైపీసీలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ చెప్పారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని షైన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టరు జె.శ్రీనివాస్, ఐఐటీ కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్‌తో కలిసి కుమార్ యాదవ్ మాట్లాడారు. బైపీసీ మొదటి సంవత్సరంలో టి.ప్రియ 437 మార్కులు, ఆర్.వైష్ణవి 437 మార్కులు, ఎంపీసీలో ఎం.అక్షయ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే విధంగా ఎంపీసీ మొదటి సంవత్సరంలో తుత్తూరు విజయ్ 466 మార్కులు, వి.సరయు 466 మార్కులు, పి.మనోజ్ కుమాల్ 466 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో డి.సుప్రియ 990 మార్కులు, వి.శ్వేత 989, టి.రాహిత్య 988, బైపీసీ రెండో సంవత్సరంలో డి.శ్రీజ 988 మార్కులు, పస్పియా అర్బిన్ 984, డి.అమృత 983, ఎస్.రితిక్ కుమార్ 982 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని వెల్లడించారు. వీరితో పాటు ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 970 మార్కుల పైన 35 మంది విద్యార్థులు, బైపీసీలో 970 మార్కుల పైన 28 మంది విద్యార్థులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో 58 మంది విద్యార్థులు 460 మార్కుల పైన, బైపీసీలో 38 మంది విద్యార్థులు 430 మార్కుల పైన సాధించారన్నారు. ఈ సమావేశంలో షైన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు మారబోయిన రాజు గౌడ్, కొత్తకొండ శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOUSE FOR SALE

- ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన, భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27024]
- ములుగురోడ్డు కాకతీయ కెనాల్ కన్నేమూల గణపతి టెంపుల్‌కి దగ్గరలో G+1తో గల Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27028]
- వరంగల్, రంగశాయిపేట, శేషాద్రిహిల్స్‌లో E/F తో గల డీలక్స్ Ready to Occupy 2 BHK House అమ్మకానికి కలదు. సెల్: 7660008666, 8309035091. [WA-27026]

FLAT FOR SALE

- KUDA కాలనీ, 100 ఫీట్ల రోడ్డుకి, SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-27022]

PLOT FOR SALE

- GWMC H.No. 28-5-474/A/1 హన్మకొండ చౌరస్తా నుండి 2KM లోపల తూర్పు ఫేసింగ్ 300 గజాలలో నూతనంగా నిర్మించిన ఒకరూము చుట్టూ కాంపౌండ్ వాల్ మరియు గేట్ నిర్మించి కలర్స్ కూడా వేసినది అమ్మబడును. సెల్: 9395561655. [W-785533]

SERVICES

CAR FOR SALE

- ఇన్నోవా క్రిస్ట 2019-May Model Car రీడింగ్ 80K Continue Finance & Outride ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 9014743326. [W-785553]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

- మీ యొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. సంప్ర॥ డి.యస్. రావు, సెల్: 9849145043. [W-785498]

WANTED

- Kamalatmika Poultry is looking for the following positions in Warangal, 1) Accountant, 2) Store Supervisor. Experience is mandatory in the same domain. Attractive Salary and Bonus. Cell: 8106112401. [W-785552]
- మా చికెన్ సెంటర్‌లో పనిచేయుటకు (2) ఇద్దరు వర్కర్స్ కావలెను. జీ॥ 15000/- + భోజనం + వసతి, భాజా & గౌస్ చికెన్ సెంటర్, మార్కెట్ ఏరియా, వర్కాల. సెల్: 9989460198 [W-1110370]
- వరంగల్ లోని చికెన్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవంగల వర్కర్స్ కావలెను. జీతం: 21000+రూం+ భోజనం ఫ్రీ. సెల్: 6281342090, 9949857816 [WA-6963]
- GNM నర్సులు మరియు ఫార్మసిస్టులు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. సమయం: 12pm to 2 pm. [WA-0229]
- 14,000/- జీతం, 8 గం॥ డ్యూటీ + OT, Qul: 8th, ఫ్రీ రూం, తక్కువ రేటుకు భోజనం, యూనిఫాం ఫ్రీ. సెక్యూరిటీ గార్డ్స్ కోదాడ దగ్గర చేయుటకు కావలెను. ✆ 86884 17132, 63008 79854, 93469 73791 [B-997]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786224]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16K-18K ఏజెంట్ కమీషన్ 6K ఫోన్ : 9640258889 [H-793423]

WANTED TEACHERS

- Wanted qualified teachers and PET's for (Nur to VII all subjects) Contact: 7416744459, 741644469. [W-1002199]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/- రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9010144453
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇంటర్‌లో 'శివానీ' విజయకేతనం


కె.రక్షిత


శ్రీరాం సాయి ప్రియ


కరిష్మా


గణేష్


ఏ.నవ్య


అనిత


అక్షయ

హసన్‌పర్తి: మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో నగరంలోని శివానీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరేసి, జూనియర్, సీనియర్ ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో టాపర్‌గా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470కి గాను తిప్పారపు గణేష్, మహ్మద్ కరిష్మా 466మార్కులు, బీపీసీ విభాగంలో 440కిగాను పెంటాల అక్షయ 435 మార్కులు, గుగులోతు చందన 434మార్కులు, సీఈసీ విభాగంలో 500 గాను సమైక్య 476 మార్కులు సాధించారని స్వామి వెల్లడించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000కిగాను ఎ.నవ్య కందుగుల అనిత 990మార్కులు, బీపీసీ విభాగంలో 1000కిగాను కె.రష్మిత 991 మార్కులు, శ్రీరాం సాయి ప్రియ 990 మార్కులు, సీఈసీ విభాగంలో 1000కిగాను బి.శ్రీకాంత్ 980మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ స్వామి తెలిపారు. ఈసందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ స్వామి, ప్రిన్సిపాళ్లు సురేందర్‌రెడ్డి, చంద్రమోహన్, డైరెక్టర్లు రాజు, రమేష్, మురళీధర్, వి.సురేష్, సంతోష్‌రెడ్డి అభినందించారు.

సువిద్య బాలికల కళాశాల ప్రతిభ


పి.శృతి, ఎంపీసీ ప్రథమ


పి.ప్రహర్షశ్రీ, ఎంపీసీ, ప్రథమ


పి.నిఖిల, బైపీసీ ప్రథమ


వి.గాయత్రి ఎంపీసీ, ద్వితీయ


ఎం.నైషిత, బైపీసీ ద్వితీయ

హన్మకొండ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండ నక్కలగుట్టలోని సువిద్య బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. నిపుణులైన అధ్యాపకులచే అత్యుత్తమ విద్యా భోదన అందించి ప్రతిభ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్ది అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నామని కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వి.గాయత్రి 990 మార్కులు, ఎస్.అంజన 985, ఓ.రోషిణి 977, కె.ఆశ్రిత 974, పి.అనూష 974 మార్కులు సాధించారని తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో పి.శృతి 466 మార్కులు, పి.ప్రహర్షశ్రీ 466, కె.హరిణి 463, సి.హెచ్.అభినయ 461 మార్కులు సాధించారని వివరించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో ఎం.నైషిత 984 మార్కులు, ఎం.స్పందన 982, ఎల్.అశ్వేత 981, ఎస్.అక్షయ 981, ఎన్.సాహితీ 981, కె.సుహాన్వి చందన 980 మార్కులు సాధించారని వివరించారు. బీపీసీ ప్రథమ సంవత్సరంలో పి.నిఖిల 431 మార్కులు, బి.అమూల్య 423, సి.హెచ్.వైష్ణవి 422 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఎ.జితేందర్ రెడ్డి, ఎస్.అంజనేయులు, అధ్యాపకులు అభినందించారు.

సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న కృష్ణవేణి డైరెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు

ఖమ్మం సహకారనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు గొలపుడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.రాజేష్ 994మార్కులు, సీహెచ్.రోహిత 990, వై.కావ్య 990, కె.యమున, పి.కావ్య 989, ఆర్.భావనస్ఫూర్తి, తేజస్విని 988, బి.అమిత, టి.సమతా, డి.మనోజ్, జి.శ్రీహాసినిరెడ్డి, సీహెచ్.వైష్ణవి 987, ఆర్.సిరి అక్షయ 986, ఎస్.మేఘశ్రీ 986, ఏ.వర్షిణి, డి.లహరి, ఎం.రష్మిత 985 మార్కులు సాధించారని పేర్కొన్నారు. బైపీసీలో సీహెచ్.లక్ష్మి 989, పి.కావ్య 989, కె.లీనాభార్గవి 987మార్కులు, ఎంఈసీలో కె.శారదా శ్రీ హిమజ 986, వి.దుర్గతన్మయి 984మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో 470మార్కులకు కె.జ్ఞానిత, ఎం.చాతుర్య, ఎం.వేణు, ఏ.నాగచైతన్య, కె.జ్యోత్స్న, డి.త్రిశిక, జి.చందన ప్రియ, కె.హర్షవర్ధన్ 466మార్కులు, వి.హాసిని, ఎం.జీవని, ఎం.చరణ్, జి.సంతోష్, ఎస్.సుమంత్, వై.వేదిక, కె.సంజయ్, ఎస్.ఈశ్వర్ 465మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 440మార్కులకు కె.జిషితా దేవి, ఎస్.కే.ఫర్హాత్ అజీన్, కె.సాయికిరణ్, బి.ఉమాశ్రీ, ఎం.సాద్కి, ఏ.దివ్య మేఘన శైవారిత, ఎల్.పూజిత 434మార్కులు, బి.మెర్సీ 433మార్కులు, సీఈసీలో 500మార్కులకు ఎస్.కే.సుహానా 478, ఎస్‌కె.సమీనా 475మార్కులు సాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, అకడమిక్ ఇన్‌చార్జ్ వంశీకృష్ణ, డీన్ శేఖర్‌బాబు, ఏఓ నిరంజన్ పాల్గొన్నారు.

'ఏకశిల' ప్రభంజనం


అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు

హన్మకొండ చౌరస్తా: ఇంటర్ ఫలితాల్లో ఏకశిల జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. హనుమకొండలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ ఫలితాలతో పాటు, పోటీ పరీక్షలైన జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్‌లలో కూడా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇంటర్ సెకండియర్ బైపీసీలో ఎం.సాయిశృతి 992, వి.అనూష 990, ఎన్.శివమణి 990, ఎంపీసీలో బీ.అలేఖ్య 990, ఏ.ప్రణవ 987 మార్కులు సాధించారని తెలిపారు. సీఈసీలో ఆర్.గాయత్రి 979, పి.వైష్ణవి 974 మార్కులతో ప్రభంజనం సృష్టించారని తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో ఆర్.శ్రీవాగ్దేవి 470 మార్కులకు గాను 464, డి.వర్షిత 464, నితీష్‌రెడ్డి 464 మార్కులు సాధించగా, బైపీసీలో డి.సుమనశ్రీ 434 మార్కులు, సీఈసీలో ఎస్‌కే హీనా 500 మార్కులకు గాను 490, ఏ.శ్రీవాణి 490 మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో పాటు బోధనా సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్ర మొదటి ర్యాంక్‌తో రెజోనెన్స్ హవా


ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న విద్యా సంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి

హన్మకొండ: ఇంటర్మీడియట్ ఫలితాల్లో హనుమకొండలోని రెజోనెన్స్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకుతో తమ హవాను కొనసాగించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎస్.రోమా 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని సొంతం చేసుకున్నారు. మంగళవారం హనుమకొండలోని రెజోనెన్స్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా రెజోనెన్స్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ.. జేఈఈ, నీట్ లాంటి జాతీయస్థాయి పోటీపరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్‌లోనూ తమ కళాశాల విద్యార్థులు గర్వించదగ్గ మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈసారి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు 121 మంది విద్యార్థులు 470 మార్కులకుగాను 460పైన మార్కులు సాధించారని, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఫలితాల్లో 1000 మార్కులకుగాను ఒకరు 991 మార్కులు, 115 మంది 950 పైన మార్కులు సాధించారని తెలిపారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో డి.శ్రీహర్షిత 467మార్కులు, గుంటి సంజయని 467, బి.దీక్షిత 466 మార్కులు సాధించారని, బైపీసీలో 440 మార్కులకుగాను కొండపాక చంద్రహాసిని 436, కె.ఆకాంక్ష, బి.ప్రసన్నలక్ష్మి, వి.లాస్య, వి.తేజస్వి 434 మార్కులు సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో సంజన రెడ్డి 991 మార్కులు, ఎ.మనోజ్ కుమార్ 990 మార్కులు సాధించారని, బీపీసీలో జూషా ఆర్షీన్, అక్షిత 985 మార్కులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్‌లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సీఈఓ మునీందర్ ఇరుకుళ్ల, అకడమిక్ డీన్ బి.ఎస్.గోపాలరావు ఉన్నారు.

మహిళా ఉద్యోగిపై దురుసు మాటలు ?

వరంగల్: వరంగల్ మార్కెట్‌లో ఉద్యోగుల ప్రవర్తనలో మార్పు రావడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంగళవారం 'సాక్షి' దినపత్రికలో వరంగల్ మార్కెట్‌లో శ్రీకృష్ణ'లీలలు అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. అయినప్పటికీ మంగళవారం మార్కెట్ కార్యాలయంలోని ఓ సెక్షన్‌లో మహిళ ఉద్యోగితో అదే సెక్షన్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి దురుసు మాటలు అన్నట్లు తెలిసింది. దీంతో మహిళా ఉద్యోగినులు నిరసన వ్యక్తం చేసేందుకు సిద్ధం కాగా మార్కెట్ ఎస్‌జీఎస్ బీవీ.రాహుల్ ఇరువర్గాలను సముదాయించడంతో గొడవ సద్దుమణిగినట్లు తెలిసింది. ఉద్యోగులను పనిచేయన్నందుకే ఆరోపణలు చేస్తున్నారని సూపర్‌వైజర్లు తెలిపారు. మార్కెట్‌లో పర్యవేక్షణ భారం మొత్తం కార్యదర్శిపై పడడంతో ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నట్లుగా సమాచారం.

కార్పొరేట్ కళాశాల స్కీంకు దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: హనుమకొండ జిల్లాలోని 90శాతం పైగా ఉత్తీర్ణత సాధించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు కార్పొరేట్ కళాశాలల స్కీంకు దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డీడీ బి. నిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీలోపు www.telanganaepass.cgg.gov.in అను వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.